R-16

Code: 3203/R

## Faculty of Commerce

**B.Com. II-Year, CBCS - III Semester Regular Examinations, Dec/Jan 2019-20**

**(For All Streams of B.Com)**

**PAPER: INCOME TAX – I**

Time: 3 Hours

Max Marks: 80

### Section-A

I. Answer any **FIVE** of the following questions (5x4=20 Marks)

1. Permanent Account Number
2. Integration of Agricultural Income
3. Mr. Karan is a Govt. employee who retired on 1.04.2018 after having served for 28 years and 11 months. His pension was fixed at ₹3,000 p.m. On 30th June 2018 he got his 2/3rd pension commuted and received ₹1,80,000. Compute the taxable amount of pension for the A.Y.2019 - 20.
4. From the following particulars find out the Gross Annual Value of the property for the A.Y.2019 - 20(Let out throughout the year)
   Municipal Rental value – ₹60,000    Fair rental value – ₹68,000
   Standard rental value - ₹62,000    Annual Rent - ₹67,000
   Unrealized Rent for the previous year ₹2,000 and loss due to vacancy ₹1,000
5. Additional Depreciation
6. Unrealized Rent
7. Allowance
8. Provision for Income tax

### Section-B

II. Answer the following questions (5x12=60 Marks)

9. (a) What is Previous Year? Explain the exceptions to the rule of previous year.

   (OR)

   (b) Define Income tax and explain its objectives.

10. (a) What is Agricultural Income? How is it treated for tax purposes?

    (OR)

    (b) What is Partly Non agricultural Income? Explain

11. (a) Explain about profits in lieu of salary

    (OR)

    (b) Compute taxable salary of Mr.Gopi for the Assessment Year 2019 - 20.
    Basic pay – ₹1,46,000 p.a
    D.A.(part of salary) – ₹54,000p.a.
    Bonus – ₹20% of salary
    Commission – ₹10,000 p.a.
    House rent allowance (Rent paid in Bangalore ₹18,000) – ₹14,000 p.a.
    Medical Allowance (fixed) - ₹6,000
    Own contribution to RPF - ₹18,000
    Employer contribution to RPF - ₹18,000
    Interest on RPF @ 11% - ₹9,900
    Free supply of water, gas and electricity - ₹6,800
    Cash gift given by the employer - ₹10,000
    Gift in the form of articles - ₹9,600
    During the year his father was sick and the expenses for the treatment in private hospital reimbursed by the employer - ₹36,000.

12.(a) What are the deductions allowed U/S 24?

(OR)

(b) Mr. Kapoor is the owner of a big house, whose municipal value is ₹80,000 p.a; Fair rental value is ₹1,00,000 p.a; Standard rent is ₹90,000 p.a; Three fouth(3/4) is let out on a monthly rent of ₹9,000. One fourth(1/4) house is self occupied throughout the year. Other particulars are as under:

Municipal taxes - ₹8,000; Education cess – ₹1,200; Interest on loan for the construction of house – ₹10,000; Ground Rent – ₹10,000; Land revenue – ₹6,000(due); Interest prior to construction- ₹20,000; Date of completion of construction is 01.06.2014. Compute income from house property assuming that both the units are independent.

13.(a) What are the expenses expressly allowed as deduction in computing the profits of a business?

(OR)

(b) Dr. Rohan is a medical practitioner. The following is the receipts and Payments Account for the year ending 31.03.2019:

| Receipts | ₹ | Payments | ₹ |
|---|---|---|---|
| To Opening Balance | 82,000 | By Dispensary Exp | 42,000 |
| To Consultation fee | 88,000 | By Staff salaries | 40,000 |
| To Visiting fee | 42,000 | By Motor car exp | 12,000 |
| To Dividends | 20,000 | By Car driver salary | 10,000 |
| To Interest on Bank Deposits | 28,000 | By Donations | 10,000 |
| To Gifts from patients | 30,000 | By Income tax | 6,000 |
| To Race winning | 12,000 | By Surgical Equipments | 30,000 |
| To Examiner fee | 40,000 | By Medicines purchased | 20,000 |
| | | By Shares purchased | 60,000 |
| | | By Printing & Stationery | 6,000 |
| | | By Telephone charges | 2,000 |
| | | By LIC Premium | 4,000 |
| | | By Bal c/d | 1,00,000 |
| | 3,42,000 | | 3,42,000 |

Other information:

i. Depreciate surgical equipment @ 15 %
ii. Gifts from patients include ₹12,000 received from father
iii. 25 % of the motor car is used for domestic purpose
iv. Closing stock of medicines ₹6,000

Compute professional income for the A.Y.2019 - 20.

*****

R-16

Code: 3203/R

# Faculty of Commerce

## B.Com. II-Year, CBCS - III Semester Regular Examinations, Dec/Jan 2019-20

(For All Streams of B.Com)

## PAPER: INCOME TAX – I

Time: 3 Hours

Max Marks: 80

### విభాగం - ఎ

I. ఈ క్రింది ఏవైనా ఐదు ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి. (5x4=20 Marks)

1. శాశ్వత ఖాతా సంఖ్య
2. వ్యవసాయ ఆదాయముల ఏకీకరణ
3. శ్రీ కరన్ ప్రభుత్వ ఉద్యోగిగా 28 సంవత్సరాల 11 నెలలు సేవలు అందించి 1-4-2018న పదవి విరమణ పొందెను. అతనికి ₹3,000 ప్రతి నెల పెన్షన్ నిర్ధారణ జరిగింది. తన పెన్షన్ 2/3 భాగమును కమ్యుట్ చేసి 30 జూన్ 2018న ₹1,80,000 పొందెను. పన్ను నిర్ధారణ సంవత్సరం 2019-20కి పన్ను చెల్లించవలసిన పెన్షన్ ను లెక్కించుము.
4. గత సంవత్సరం పొడుగునా అద్దెకివ్వబడిన గృహము యొక్క స్థూల వార్షిక విలువను పన్ను నిర్ధారణ సంవత్సరం 2019 - 20నకు లెక్కించుము. పురపాలక సంఘపు అద్దె విలువ సంవత్సరానికి ₹60,000; సమంజసమైన అద్దె విలువ సంవత్సరానికి ₹68,000;ప్రామాణిక అద్దె సంవత్సరానికి ₹62,000; సంవత్సరీకా అద్దె విలువ ₹67,000;గత సంవత్సరం వసూలు కానీ అద్దె ₹2,000; గృహం ఖాళీగా ఉన్నందున నష్టం ₹1,000.
5. అదనపు తరుగుదల
6. వసూలు కానీ అద్దె
7. భత్యము
8. ఆదాయపు పన్ను ఏర్పాటు

### విభాగం - బి

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములు వ్రాయండి (5x12=60 Marks)

9. (a) గత సంవత్సరం అనగానేమి? గత సంవత్సరంకు నియమావళికి గల మినహాయింపులను వివరించండి?

(లేదా)

(b) ఆదాయపు పన్నును నిర్వచించండి? దాని యొక్క లక్ష్యాలను వివరించండి

10.(a) వ్యవసాయ ఆదాయము అనగానేమి? వ్యవసాయాదాయంను పన్ను రీత్యా ఎలా పరిగణించాలి?

(లేదా)

(b) పాక్షిక వ్యవసాయేతర ఆదాయం అనగానేమి? వివరించుము

11.(a) జీతానికి బదులు లాభాలను గురించి వివరించండి?

(లేదా)

(b) 2019 - 20 పన్ను నిర్ధారణ సంవత్సరానికి శ్రీ గోపి యొక్క జీతము నుండి ఆదాయమును లెక్కించుము

వివరాలు : మూల వేతనం - ₹1,46,000 సంవత్సరానికి

కరువు భత్యము - ₹54,000(జీతములో భాగము)

బోనస్ - జీతములో 20%

కమిషన్ - ₹10,000

ఇంటి అద్దె భత్యము ₹14,000(బెంగళూరులో చెల్లించిన అద్దె ₹18,000)

వైద్య భత్యము (స్థిర) - ₹6,000

గుర్తింపు పొందిన భవిష్య నిధికి చందా - ₹18,000

గుర్తింపు పొందిన భవిష్య నిధికి యజమాని వాటా - ₹18,000

ఖాతా లో జమ అయిన వడ్డీ 11% చొప్పున - ₹9,900

యజమాని ఉచితముగా సమకూర్చిన సేవలు - నీరు , గ్యాస్ మరియు విద్యుచ్ఛక్తి - ₹6,800

యజమాని నుండి నగదు బహుమతి - ₹10,000

వస్తు రూపంలో యజమాని నుండి బహుమతి - ₹9,600

గత సంవత్సరంలో తండ్రి అనారోగ్య కారణముగా ఒక ప్రైవేట్ వైద్యశాలలో చికిత్సకు చేసిన ఖర్చు ₹36,000 యజమాని నుండి తిరిగి పొందెను

12.(a) U/S 24 ప్రకారం అనుమతించబడే తగ్గింపులను ఏమిటి?

(లేదా)

(b) శ్రీ కపూర్ ఒక పెద్ద భవనానికి యజమాని. దాని పురపాలక సంఘపు విలువ ₹80,000, సమంజసమైన అద్దె విలువ ₹1,00,000, మరియు ప్రామాణిక అద్దె విలువ ₹90,000. అతను 3/4 భాగం ఇంటిని నెలకు ₹9,000 చొప్పున అద్దెకిచ్చినాడు. మిగిలిన 1/4 భాగాన్ని తన నివాసానికి సంవత్సరమంత వినియోగించినాడు. ఇతర వివరాలు దిగువ విధంగా ఉన్నాయి. పురపాలక సంఘ పన్నులు ₹8,000; విద్య విషయక సెస్సు ₹1,200; గృహ నిర్మాణానికి తీసుకున్న అప్పుపై వడ్డీ ₹10,000; గ్రౌండు అద్దె ₹10,000; భూమి శిస్తు ₹6,000(చెల్లించలేదు); నిర్మాణానికి ముందు కాలానికి చెల్లించిన వడ్డీ ₹20,000; నిర్మాణం పూర్తి అయినా తేదీ 01.6.2014. ఈ రెండు యూనిట్లను విడివిడిగా భావించి గృహాస్తి నుండి ఆదాయాన్ని లెక్కించుము.

13.(a) వ్యాపారము నుండి లాభములు లెక్కించేటపుడు ఏ ఖర్చులను తగ్గింపుగా అనుమతిస్తాము?

(లేదా)

(b) డా. రోహన్ వైద్య వృత్తిని నిర్వహించుచున్నాడు. 31 మార్చ్ 2019 తో అంతమయ్యే సంవత్సరానికి అతని వసూళ్ళు చెల్లింపుల ఖాతా దిగువ ఇవ్వబడినది.

వసూళ్ళు చెల్లింపుల ఖాతా

| వసూళ్ళు | ₹ | చెల్లింపులు | ₹ |
|---|---|---|---|
| To ప్రారంభపు నిల్వ | 82,000 | By హాస్పిటల్ ఖర్చులు | 42,000 |
| To సంప్రదింపుల ఫీజు | 88,000 | By జీతాలు | 40,000 |
| To విజిటింగ్ ఫీజు | 42,000 | By కారు ఖర్చులు | 12,000 |
| To డివిడెండ్లు | 20,000 | By కారు డ్రైవర్ జీతము | 10,000 |
| To బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ | 28,000 | By విరాళాలు | 10,000 |
| To రోగుల నుండి బహుమతులు | 30,000 | By ఆదాయపు పన్ను | 6,000 |
| To పందెం లో గెలుపు | 12,000 | By శస్త్ర చికిత్స పరికరాలు | 30,000 |
| To పరీక్షా అధికారిగా ఫీజు | 40,000 | By మందుల కొనుగోలు | 20,000 |
| | | By వాటాల కొనుగోలు | 60,000 |

| | | | |
|---|---|---|---|
| | | By ముద్రణ & స్టేషనరీ | 6,000 |
| | | By టెలిఫోన్ ఖర్చులు | 2,000 |
| | | By జీవిత భీమా ప్రీమియం | 4,000 |
| | | By తేల్చిన నిల్వ | 1,00,000 |
| | 3,42,000 | | 3,42,000 |

ఇతర సమాచారం :

i. శస్త్ర చికిత్స పరికరాలపై తరుగుదల 15 % చొప్పున లెక్కించాలి

ii. తండ్రి నుండి పొందిన ₹12,000 ల బహుమతి రోగుల నుండి బహుమతిలో కలిసి ఉన్నది.

iii. 25% కారు వాడకం వ్యక్తిగత అవసరాలకు జరిగింది.

iv. సంవత్సర చివరలో మందుల నిల్వ ₹6,000

2019 - 20 పన్ను నిర్ధారణ సంవత్సరానికి వృత్తి నుండి ఆదాయంను లెక్కించండి.

*****